# బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

◆ కష్టపడ్డ ప్రతిఒక్కరికీ పార్టీలో గుర్తింపు
◆ మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
◆ 300 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరిక


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి జరిగిందని వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు తన్వీర్ ఆధ్వర్యంలో 300మందికి పైగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీలకు ఓవర్సీస్ పథకం కింద విదేశీ విద్యను అభ్యసించడానికి లక్షల రూపాయలు అందజేస్తుందన్నారు. షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెండ్లికి రూ.లక్షా116 అందజేస్తుందన్నారు. త్వరలోనే రూ.లక్షఆర్థికసాయం కూడాఅందజేయనున్నట్లు ప్రకటించారు. మైనార్టీ గురుకులాలు స్థాపించి ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.లక్షా20వేలు ఖర్చు చేస్తుందన్నారు. రంజాన్ పండుగకు పేద ముస్లింలకు తోఫాలు అందజేస్తుందన్నారు. మైనార్టీల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అమలుచేస్తుందన్నారు. పార్టీలో చేరిన ప్రతికార్యకర్త, నాయకుడు కష్టపడి పని చేయాలని, పార్టీ అభ్యున్నతికి పాటుపడినప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని, నాయకుడు దోరేపల్లి రవీందర్‌ను నాయకులు గజమాలతో సన్మానించారు. అంతకముందు పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీరవీందర్, కౌన్సిలర్లు లత, బండ్ల జ్యోతి, ఆలూరి శశికిరణ్, నాయకులు పాలాది రామ్మోహన్, శంకర్‌నాయక్, నాగిరెడ్డి, ఇమ్ము, పర్వతాలు, బీకేఆర్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక..

▶▶ కావేరమ్మపేటలో 120 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేత
▶▶ లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


లక్కీ డిప్ ద్వారా ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారులకు సంబంధించి అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో 120 మంది లబ్ధిదారులకు సంబంధించి లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.లక్షల విలువ చేసే జాగాలో రెండు పడకల ఇండ్ల నిర్మాణం చేపట్టి అందజేస్తుందన్నారు. ఏదో తూతూ మంత్రంగా ఇల్లు కట్టి ఇవ్వడం లేదని ఒక్కో ఇంటిటి ఖర్చు లక్షల్లో అవుతుందని, అందుకే ఇండ్ల కేటాయింపులో కాస్త జాప్యం జరుగుతుందన్నారు. కావేరమ్మపేటలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి స్క్రూటిని నిర్వహించి లబ్ధిదారులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇల్లు లేని అత్యంత నిరుపేదలకే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీరవీందర్, కౌన్సిలర్ లత, బుక్క మహేశ్, నాయకులు పాలాది రామ్మోహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, బీకేఆర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## వారంలో సస్పెన్షన్ బ్రిడ్జి ప్రారంభిస్తాం

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్


సస్పెన్షన్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మినీట్యాంక్‌బండ్ వద్ద సర్వాంగ సుందరంగా నిర్మించిన సస్పెన్షన్ బ్రిడ్జిని వారంలో రోజుల్లో ప్రారంభిస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహతోపాటు ఇతర జిల్లా అధికారులతో కలిసి బ్రిడ్జిని సందర్శించారు. ట్యాంక్‌బండ్ మధ్యలో ఐలాండ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన అనం తరం సస్పెన్షన్ బ్రిడ్జిని ప్రారంభిస్తామన్నారు. పర్యాటకులు బ్రిడ్జి మీదుగా వెళ్లి ఐలాండ్ వద్దకు చేరుకుంటారని. అక్కడ పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి సస్పెన్షన్ బ్రిడ్జిని ప్రారంభిస్తామన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

## మరుపురాని మహానేత వైఎస్ఆర్..

-ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి


వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికై అనేక పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, మరుపురాని మహానేత వైఎస్ఆర్ అని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి చల్లా వంశీచంద్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పాలన స్వర్ణయుగం లాంటిదని, ఆయన పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు, కర్షకులు, కార్మికులు, రైతుల క్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారని, ఆ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, 108, ఇందిరమ్మ పథకాలు, జలయజ్ఞం ద్వారా సాగునీరు అందించారని, ఆయన పాలనలో అందరు ఎంతో క్షేమంగా ఉన్నారని తెలిపారు. రాహుల్‌గాంధీని దేశ ప్రధాని చేయాలన్నదే వైఎస్ఆర్ కోరిక అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రగతి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, తక్కళ్లపల్లి శేఖర్, మధుసూదన్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, పుల్లయ్య, ఎర్ర శ్రీను, కొండలుయాదవ్, చంద్రశేఖర్, గోపాల్‌నాయక్, శ్రీను, రమేష్, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రగామీ

- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామీగా నిలిచిందని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని 10,11,12,20 వార్డుల్లో రూ.2.03కోట్లతో నిర్మించనున్న పనులకు మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. 10వ వార్డులో రూ.50 లక్షలు, 11వ వార్డులో రూ.54లక్షలు, రూ.12వ వార్డులో రూ.54లక్షలు, 20వ వార్డులో రూ.45 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రాజీవ్‌నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ కాలనీకి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి తాగు, సాగునీరు ఏదో ఒక దశలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇక్కడ ఉన్న కొంత మంది రాజకీయ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన వచ్చే ఎన్నికల్లో నా గెలుపును ఆపలేరని, ప్రజలే నాకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే ఈ ప్రాంత ప్రతిపక్ష నాయకులు అడ్డుకుంటున్నారని ఆయన విమ ర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చడమే ఏకైక లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి, మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ విష్ణుమూర్తి, కౌన్సిలర్లు ఖాజాబి, ఖుతుబుద్దీన్, రమేష్‌రావు, నాయకులు అమీనోద్దీన్ తదితరులు ఉన్నారు.

## విశాఖ టు మహారాష్ట్ర..

- లారీలో గంజాయి తరలించేందుకు ప్లాన్..
- జడ్చర్లలో పట్టుకున్న నార్కోటిక్ బృందం
- రూ.కోటి విలువగల 207 కిలోల గంజాయి పట్టివేత


భారీ మొత్తంలో పట్టుబడ్డ గంజాయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న రూ.కోటి విలువ చేసే గంజాయిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిధిలోని నక్కలబండ తండా సమీపంలో 167వ జాతీయ రహదారిపై గంజాయి తరలిస్తున్న లారీ, కారును అదుపులోకి తీసుకున్నారు. ఆమేరకు మహారాష్ట్రకు చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ లారీలో భారీ మొత్తంలో గంజాయి సంచులను గుర్తించారు. పట్టుబడ్డ గంజాయిని నార్కోటిక్ ఎస్పీ సహకారంతో స్థానిక పోలీసులు తూకం వేయించారు. 207కిలోల బరువు ఉంటుందని, మొత్తం దాని విలువ కోటి వరకు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. గంజాయినీ విశాఖపట్నం నుంచి లారీలో మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా గంజాయిని ఇదే మార్గంలో తరుచూ తరలిస్తున్నారని పక్కా సమాచారంతో నార్కోటిక్ ఎస్పీ సునీత తమ బృందాలతో మెరుపుదాడి చేసి గంజాయి ముఠా సభ్యులను పట్టుకున్నారు. పట్టుబడ్డ లారీని, కారును జడ్చర్ల సమీపంలోని పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలించారు. పట్టుబడ్డ గంజాయిని స్థానిక పోలీసుల సహకారంతో జడ్చర్ల కోర్టులో ప్రవేశపెట్టి హైదరాబాద్‌లోనినార్కోటిక్ కార్యాలయానికి తరలించనున్నట్లు తెలిపారు. జడ్చర్లలో భారీమొత్తంఓ గంజాయి పట్టుబడడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

- మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకే, రాబోయే ఎన్నికల్లో ఎలాంటిఅవాంఛనీయ ఘటనలు జరుగకుండా, గణేశ్, మిలాద్ ఉన్‌నబీ పండుగలు సజావుగా నిర్వహించేందుకు ప్రజల్లో భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. అందులోభాగంగాముందస్తు భద్రత చర్యలుచేపడుతున్నామని తెలిపారు. ఇందుకుగానూ ప్రజలు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా రూరల్ సిబ్బంది 40మందితో కలిసి ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మందితో కలిసి మొత్తం 110మంది ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేశ్, ఆర్ఏఎఫ్ డిప్యూటీ కమాండెంట్ వీశ్రీకాంత్, రూరల్‌సీఐస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.




# అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్నా..

● సొంత పార్టీలో గిట్టని వారు నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారు..
● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం



సమావేశంలో మాట్లాడుతున్న అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం

**ఇటిక్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుంచి తాను 2009, 2018లో ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికయ్యానని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారాలతో అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, సొంత పార్టీలోని గిట్టని వారు నాపై దుష్ప్రచారాలు చేస్తూ కమీషన్లు తీసుకుంటున్న నాయకులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నట్లు, నేనేంటో అలంపూర్ ప్రజలకు బాగా తెలుసునని ఎమ్మెల్యే అబ్రహం వ్యాఖ్యనించారు. ఆగస్టు 25న కొత్తగా ఎర్రవల్లి మండలం ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో స్థానిక మండల ప్రజా ప్రతినిధులు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ఆయన తనయుడు యువ నాయకుడు డాక్టర్ అజయ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభినందన సభకు వచ్చిన వందలాది మంది కార్యకర్తలతో కలిసి ఎర్రవల్లి చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై ఎర్రవల్లిని కొత్త మండలంగా ఏర్పాటు చేయడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు రెండోసారి ఈ అవకాశం కల్పించారని, నియోజకవర్గంలో సొంత పార్టీ వారు నేనంటే గిట్టని వారు అభివృద్ధిని చూసి ఓర్వలేని వారు నాపై ఏవేవో అసత్య ఆరోపణలు చేస్తూ కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. నేను రెండు సార్లు అలంపూర్ ఎమ్మెల్యేగా ఉన్న 30 ఏళ్ల క్రితం కట్టిన సొంత ఇంటిలోనే నివాసం ఉంటున్నానని, రాష్ట్రంలో ఎక్కడ కూడా తనకు సొంత భవనాలు, భూములు లేవని, కేవలం ప్రజల ఆశీర్వాదాలతో కేసీఆర్ ముఖ్యమంత్రి సహకారంతో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానని, అలంపూర్ అభివృద్ధిని ముందు వరుసలో నిలబెట్టడమే తన కర్తవ్యమన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ నీలి పద్మ శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యే అబ్రహంను గజమాలతో సత్కరించారు. అదే విధంగా మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలను మెమెంటోలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, మండలాలు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గిడ్డారెడ్డి, విద్యా సంస్థల అధినేత భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు నీలి పద్మ శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి, గోవర్ధన్, సర్పంచ్‌లుజయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మధు, నాయుడు, సుంకన్న, వీరన్న, ఈదన్న, రాగన్న, సుంకన్న, పరమేష్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, శివుడు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా తప్పులు లేకుండా సిద్ధం చేయాలి

స్పెషల్ క్యాంపెయిన్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : వనపర్తి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్



ఓటరు ప్రత్యేక క్యాంపెయిన్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి, చేసుకోబోయే ప్రతి యువతి యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవర్ బి.ఎల్.ఒలను ఆదేశించారు. సెప్టెంబర్2,3వ తేది శనివారం, ఆదివారం రెండురోజులు ఓటరు జాబితా పై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు, ఇతర మార్పు చేర్పులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. శనివారం ఉదయం మర్రికుంట పోలింగ్ బూత్‌ను కలెక్టర్‌ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓలు ఓటరు జాబితా పట్టుకొని ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలల్లో ఆది వారం సైతం ప్రత్యేక క్యాంపెయిన్ ఉంటుందని అక్టోబర్1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అగుచున్న యువతి ప్రతి ఒక్క రూ కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాబితాలో ఎవరిదైనా పొరపాటుగా పడటం లేదా తొలగించడం లాంటివి ఏమైనా జరిగాయా అనే విషయాలను ప్రజలు బి.ఎల్ ఓ లవద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించుకో వాలని కోరారు. అనంతరం ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యా శాఖ ద్వారా ఉన్నతి కార్యక్రమంపై జరుగుచున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యా యులకు జరుగుచున్న ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఉపాధ్యా యులకు శిక్షణ ఇచ్చారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు సరళమైన పద్ధతి లో పిల్లలకు అర్థమయ్యే విధంగా ఎలా బోధిం చాలో ఉన్నతి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఇదే అంశం పై కలెక్టర్ ఉపాధ్యాయులకు మెళుకువలు నేర్పారు.

## దాతలకు సన్మాన కార్యక్రమం

**కల్వకుర్తి, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** వాసవీక్లబ్ వారోత్సవాల్లో భాగంగా వాసవీ క్లబ్ వ్యవస్థాపకులు శ్రీ కేసీ గుప్త జయంతి సందర్భంగా వాసవీక్లబ్, కేసీజీఎఫ్ మరియు వనితక్లబ్ కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు కార్యక్రమం వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, స్వర్గీయ కేసీ గుప్త జయంతి వేడుకలు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్‌లో సిల్వర్‌స్టార్ డొనేషన్ మరియు అపైన ఇచ్చిన దాతలకు కల్వకుర్తి పట్టణంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, రీజియన్ చైర్మన్ ఇరువెంటి రమేష్, సెక్రటరి జూలూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్‌పోల విజయ్‌కుమార్‌లతో పాటుపలువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో జిల్లా అధికారులు శివ్వ జగదీశ్వర్, నీలలింగం, కలిమిచెర్ల గోపాల్, వాసవీ క్లబ్ కేసీజీఎఫ్ అధ్యక్షులుచిదిరే శ్రీనివాసులు, వనితాక్లబ్ అధ్యక్షురాలు చిదిరే శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గిఅశోక్, చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూర్ కృష్ణయ్య, పోల హరికృష్ణ, బాదం రఘు, శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.


జూలూరి రమేష్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

## సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**-ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**అచ్చంపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** అచ్చంపేట మండల చందాపూర్ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ధోరణి ని రైతులకు వ్యతిరేకమని, రైతుల సంక్షేమం పట్టని కాంగ్రెస్ పార్టీలో మేము ఉండమని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలోచేరుతున్నామని వారుపేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం మన్నె వారిపల్లి కేస్యతాండకు చెందిన హన్మంతునాయక్ ప్రమాదంలో గాయపడి కల్వకుర్తి సమీపంలోని యెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విష యం తెలుసుకున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శనివారం ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి ఆర్థికసహాయాన్ని అందించారు. ఈసందర్భంగా వైద్యులతోమాట్లాడుతూ నాణ్యమైన వైద్యాన్ని అందించి త్వరగా కోలుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**అచ్చంపేట, సెప్టెంబర్ 2 ప్రభాత వార్త:** అచ్చంపేట మండలం రంగాపూర్ గంగాబావితాండకు చెందిన రవి కుమారుడు ప్రణీత్ (6) వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న అచ్చం పేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా స్వగ్రామానికి చేరుకొని మృతదే హానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారు. బీజేపీ పార్టీ మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు తిరుపతయ్య, సీతా రాం, అనిల్‌కుమార్, శివ, మహేష్, సైదులు, మల్లేష్‌నాయక్, శివనాయక్, శంకర్ నాయక్, శ్రీకాంత్, శివ తదితరులు ఉన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా పవన్ కళ్యాణ్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్‌ను బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి, వెంకట్‌రెడ్డిఇ, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అతనికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గోపాల్‌పేట మండల ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా పనిచేసిన నా సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేంద్ర భూపతి, బసవన్న గడ్డరాము, బోలేమోని రాములు, చుక్క సతీష్ పాల్గొన్నారు.

## ఇంటింటికి మేరిమిట్టి మేరా దేశ్



**పెబ్బేరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** ఆజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్టీలకు అతీతంగా మేరీ దేశ్ పిలుపు మేరకు శనివారం ఏడో వార్డులో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గౌని హేమారెడ్డి ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఇంటింటికి తిరిగి మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌనిహేమారెడ్డి మాట్లాడుతూ, దేశ రక్షణలో ప్రాణ త్యాగాలకు తెగించి మన భారత దేశాన్ని కాపాడుతున్న వీర సైనికుల జ్ఞాపకార్థం దేశంలోని అన్ని గ్రామాల నుంచి మట్టిని సేకరించి ఢిల్లీలో చెట్లను పెంచడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామం ప్రతి ఇంటి నుంచి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంచె ఆంజనేయులు, క్రాంతి కుమార్, నరసింహనాయుడు, మేకల బుచ్చన్న, సర్వేశ్, దిలీప్ ,మహేశ్, నాగరాములు, కుమ్మరి పరశురాముడు, మోహన్, కిరణ్, దశరథం, శేఖర్, బాలరాం, వెంకటేష్, అంజి, సాయి ,సురేష్, శరణ్, మలేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి అనిరుధ్‌రెడ్డి పరామర్శ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామానికి చెందిన రవినాయక్ రోడ్డు ప్రమాదంలో గాయాలపాలు కావడంతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి దవాఖానకు చేరుకొని క్షతగాత్రుడిని పరామర్శించాడు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దు, అండగా ఉంటానని భరోసానిచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.



రవినాయక్‌కు పరామర్శిస్తున్న అనిరుధ్‌రెడ్డి

# కొలిచిన భక్తుల కొంగు బంగారం..

# శ్రీగెల్వలాంబ మాత

- కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు గెల్వలాంబ
- భక్తుల కొంగు బంగారం.. ఊరంతా కాపాడే తల్లి శ్రీగెల్వలాంబ
- ఈ నెల 4 నుంచి 8వ వరకు గెల్వలాంబ మాత ఉత్సవాలు



అమ్మవారి ఆలయం, కొలువు దీరిన శ్రీగెల్వాలాంబ మాత మూల విరాట్

**వంగూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** బోనాల జాతర అనగానే తెలంగాణ రాష్ట్రంలో గండిపేట్...లష్కర్, గోల్కొండ బోనాలు ప్రజలకు గుర్తుకొస్తాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మహిమ కలిగిన అమ్మవారు గెల్వాలాంబ మాత ఉత్సవాలు శ్రావణ మాసంలో వారం రోజుల పాటు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా అమ్మవారి ఉత్సవాలకు పేరు ప్రఖ్యాతి లేకున్నా... ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం పేరు, ప్రఖ్యాతి ని గడిస్తూ బోనాల పండుగ కన్నుల విందుగా, అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. సూర్యుడిని బొట్టుగా పెట్టి పులిపై సవారి చేస్తూ సమస్త జనవాహినికి భక్త ప్రవాహ్ మహం కాళివై దర్శనమిచ్చే నీ రూపం... దర్శించ మాకు జన్మధన్యం. నీ రూపు తలుచు భక్త జనుల జన్మధన్యం. శూలధారిణివై, గెల్వలాంబమాతగా మమ్ము కరుణించి కాపాడుతూ మా ఇష్టదైవంగా పేరొందినవమ్మా. కత్తి పట్టి, శూలం పట్టి భక్తుల శతకోటి మొక్కులు తీర్చి భక్తుల శత్షాయిని కోరే అమ్మ గెల్వలాంబ మాత. రక్కసి మూకల పని పట్టగా నీమూక్కోటి రూపానికి మా శతకోటి దండాలు. శ్రావణమాసంలో అమ్మవారి బోనాలను వంగూ రు మండల కేంద్రంలో భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో, పచ్చికుండ భోనంలో నైవేధ్యాన్ని చేసి అమ్మవారికి సమర్పిస్తారు. కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా నిలిచి ఈ ప్రాంత ప్రజల అరాధ్య దైవంగా మారినఅమ్మ వారుశ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాత. వంగూరు మండలం, గ్రామానికి ఏ ఆపద వచ్చిన తల్లి అని మదిలో తలుచుకుంటే చాలు భక్తుల పాలిట ఇలవెల్పై ఎంతటి సమస్య అయిన పారద్రోలా అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత. ఊరంతా కాపాడేందుకు కాపలా ఉంటూ గ్రామ దేవతగా కొలువబడుతున్న శ్రీ గెల్వలాంబ మాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యంత పేరుగాంచిన అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలుఅంగరంగా వైభవంగా జరుగుతాయి. శిథిలావస్థలో ఉన్న అమ్మవారి ఆలయాన్ని గత మూడు సంవత్సరాల క్రితం ఆధునిక హంగులతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించి భక్తులను కనువిందు చేసేలా రంగులు, విద్యుద్దీపాలు, పోతురాజుల ఆటలతో అమ్మవారికి భోనాలు సమర్పించుట. తెలంగాణ సాంస్కృతి సంప్రాదాయాలతో కళాకారులచే ఆటపాటలు. తెలుగుదనం కంటికి కనిపించేలా ఆడ పడుచుల బ్రతుకమ్మలు. పల్లెటూరి సంప్రదాయాన్ని కనువిందు చేసేలా యువకులు కోలాటాలతో అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేస్తారు. మండలానికి చెందిన ఆడపడుచులు ఏ గ్రామంలో ఉన్న అమ్మవారి బోనాలకు వచ్చి ముడుపులు, బోనాలు సమర్పించడం అనవాయితీగా కొనసాగుతుంది. అమ్మవారిని దర్శించుకోకపోతే అరిష్టం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ నమ్మకం. ఈ తరుణంలోనే వంగూరు మండలంలో కొలువుదీరిన శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు ఈ నెల 04 నుంచి 08 వరకు అంగరంగా వైభవంగా కొనసాగుతాయి. బ్రహ్మోత్స వాలకు హజరయ్యే భక్తులకు, ప్రయాణీకులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా కల్వ కుర్తి, అచ్చంపేట ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రతి బస్సు వంగూరు గేటు వద్ద నిలిపేందుకు అనుమతులు తీసుకున్నారు.



అమ్మవారి ఆలయ తేరు

**అమ్మవారి విశిష్టత:** వంగూరు మండల కేంద్రంలో అమ్మవారు కొలువు దీరడానికి పూర్వీకులు చెప్పిన చరిత్ర ఆధారంగా అమ్మవారు ఇక్కడ కొలువు దీరడానికి పూర్వం వంగూరు తాలూకాలో వేరే సంస్థనాధీశులు దండయాత్ర చేసి ఇక్కడి పశు సంపదను, ధన ధాన్యాలను దోచుకొని వెళ్తుండగా ప్రజలంతా గెల్వలాంబ మాతకు పూజలు చేసి మా పశువులను, మా ధన ధాన్యాలను మాకు తిరిగి ఇప్పించమని కోరగా అమ్మవారు తన అద్భుతమైన శక్తితో ఆ పశువుల రూపు రేఖలు నల్లవి తెల్లవిగాను, తెల్లవి నల్లవిగాను, బిల్లకొమ్ములను పిల్ల కొమ్ములుగా మార్చడంతో ఆ సంస్థనాధీశులు పశువులు, ధన ధాన్యాలు మావి కాదని వారు నిర్ధారించుకొని అక్కడే వదిలేసి వెళ్లారని పూర్వీకులు చెప్పిన చరిత్ర. దాంతో శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారిపై ఈ ప్రాంత ప్రజలకు ప్రగాఢ విశ్వాసం ఏర్పడింది. అ రోజు నుంచి నేటి వరకు శ్రావణమాసం బహుళపంచమి రోజు ప్రతి సంవత్సరం అమ్మవారికి పూజలు, బోనాలు, బోనాల ఊరేగింపు, ఆలయం చుట్టు కాడేద్దుల బండ్ల ప్రదర్శనలు చేస్తూ అమ్మవారి మన్ననలు పొందుతున్నారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు:** ఈ నెల 04 (సోమవారం) ఉదయం 6గంటలకు మేల్కొలుపు, తోరణ అలంకరణ, మంగళ వాయిధ్యాలతో ధ్వజారోహణం, గణపతిపూజ, నవగ్రహ పూజ, అఖండ దీపారాధన, నిత్యార్చన, అమృతాభిషేకం, మంగళహారతి, ఉదయం 10గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం, సాయంత్రం 4గంటలకు నజార్ బోనాలు, వైశ్యుల బోనాలు, బండ్లు, వాహనాలు, వివిధ అలంకరణతో అమ్మవారి ఆలయం చుట్టు తిరుగును. రాత్రి పార్వతీపరమేశ్వరులకళ్యాణోత్సవం, భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మలు నిర్వహించనున్నారు. 05 (మంగళవారం) గండ దీపములు, అమ్మవారికి భక్తుల ముడుపులు, అమ్మవారి దర్శనం, 3గంటలకు పద్మశాలుల, రెడ్లు, బోయ, గౌడ్స్, యాదవుల బోనాలు, ఇతర గ్రామస్తుల బండ్లు తిరుగును. రాత్రి భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మలు నిర్వహించబడుతాయి. డిజె శివ వంగూరు ఆధ్వర్యంలో ఫోక్ సింగర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో జానపాద, ఆటపాటల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

06న (బుధవారం) అర్చన, గండదీపములు, తలానీలాలు, ముడుపులు, సాయంత్రం తెలుగువారి బోనాలు, బండ్లు తిరుగుతును. రాత్రి భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మ, అధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహించబడుతాయి.

07న (గురువారం) తెల్లవారుజామున 4గంటలకు రథోత్సవ కార్యక్రమం, రాత్రికి శ్రీ కృష్ణ జననం, డోలారోహణం, జోల పాటలు, భజనలు, నిర్వహించనున్నారు.

08న (శుక్రవారం) సాయంత్రం చిన్నారి బాలబాలికలచే శ్రీకృష్ణ గోపిక వేషాధారణ, యాదవులచే ఊట్లు కొట్టుట. బహుమతుల ప్రధానోత్సవం, తీర్థప్రసాదాలు, పెద్ద మంగళహారతితో బ్రహ్మోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుంది. వంగూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు.

### ఆలయ అభివృద్ధే ధ్యేయం



ఈ యేడాది అమ్మవారి ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని ఆలయ చైర్మన్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

-ఆలయ చైర్మన్ వెంకటస్వామి

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ప్రజలకు ఏ రోగం వచ్చిన ఉచితంగా ప్రైవేటు హస్పిటల్లో వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టాడానికి, ఏ ప్రమాదం జరిగినా హస్పిటల్‌కు తరలించడానికి 108 పేరుతో అంబులెన్సు ప్రవేశపెట్టడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలోవనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కమ్మర్ మియా, మాజీ వనపర్తి పట్టణఅధ్యక్షులు డి.కిరణ్‌కుమార్, అక్తార్, దివాకర్ యాదవ్, డి.వెంకటేశ్, రాగివేణు, జానకిరాములు, బొంబాయి మన్నెంకొండ ఉన్నారు.

**కొల్లాపూర్, సెప్టెంబర్2, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి, ఇందిరాగాంధీ అభిమాన సంఘం నాయకులు రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో శ్రీవాణి విద్యా నిలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించి అనంతరం గంగినేని జగదీశ్వరుడు మాట్లాడుడూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు సాగునీటినందించే కార్యక్రమం నెలకొల్పిన అపార భగీరథుడు అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు 75 రూపాయల నుండి 200 రూపాయల పెన్షన్ అందించిన ఘనత ఆయనదేనని, ఇందిరమ్మ, గృహాలను వేలాధిగా మంజూరు చేసి నిరుపేదలకు గృహ సౌకర్యం కల్పించిన గొప్ప నేత అని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, కార్పొరేట్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పథకాన్ని అందించిన ఘనత ఆయనదేనని అన్నారు. కోట్లాది తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయే నేత రాజశేఖర్‌రెడ్డి అనిఆయన కొనియాడారు. వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పండ్లు, స్వీట్లు, నోటు బుక్కు లు, పెన్నులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో రాముయాదవ్, పరశురాం నాయుడు, న్యాయవాది మధుసూదన్ రెడ్డి, నాయకులు కాంతారావు, జమీల్ అహ్మద్ ఖాన్, వెంకటస్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల: సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డిఇ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందో ఆ సంక్షేమ పథకాలు అప్పట్లోనే రాష్ట్ర రైతాంగానికి విద్యుత్ బకాయిలు రద్దు చేసి ఉచిత విద్యుత్ అమలు చేశారని, పేద ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని అంబులెన్స్ సర్వీస్‌ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండలం, బొల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం గ్రామ సర్పంచు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు , మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మండలంలోని ఇతర ప్రస్తుత , మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘా నాయకులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



**పెబ్బేరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు ఆధ్వర్యంలో సుభాష్‌చౌరస్తా లోఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, 108 అంబులెన్స్ సౌకర్యం, రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిన మహోన్నతమైన వ్యక్తి వైఎస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్‌వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, టౌన్ యువజన అధ్యక్షుడు సాయిగౌడ్, జిల్లా ఎస్సి సెల్ నాయకులు సర్వేశ్, సీనియర్ నాయకులు దయకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ ఉపాధ్యాక్షులు సునీల్, రజక నరసింహ యుగేందర్ రెడ్డి, నరసింహనాయుడు, రాములు, నరేందర్, విజయ్ గంధంఅంజి, బొట్టు శ్రీను, మాలపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. 14వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సమీపంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ భౌతికంగా దూరమై 14 సంవత్సరాలు పేదల గుండెల్లో ఇప్పటికి కొలువై ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. ప్రతి పల్లె, గుండె ఆ మహానేతను తలుచుకొంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాని, తర్నికల్ సర్పంచ్ పాండుగౌడ్, వాల్యానాయక్, కాంగ్రెస్ అనుబంధా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం ప్రారంభం

- ప్రజలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్02 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు, నిరుద్యోగులు, యువతీ, యువకులు, విద్యార్థులు, ప్రజలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి. వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, మేజర్ గ్రామ పంచాయతీల్లో క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 1700 మంది యువతీ, యువకులు పాల్గొని ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌కు ధరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్నివిధాలుగాప్రోత్సహిస్తామని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, లాలునాయక్, రషీద్, ఎర్రశ్రీను, తరుణ్, ఉపేందర్, కొండలు యాదవ్, లక్ష్మణ్, రమేష్, లోక్య, మోత్య, మహిపాల్, కృష్ణయ్య, గంగిరాం, సురేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌కి ఘన సన్మానం



గోళి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, సుభాష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, గ్లాసుల పంపిణీ



**కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్ తండ్రి కీ॥శే॥ కొండూర్ లింగయ్య వర్ధంతి సందర్భంగా వేపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు 75 స్టీల్ గ్లాసులు, 50 వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగయ్య సతీమణి రాములమ్మ, వేపూర్ గ్రామ సర్పంచ్‌మాధవి, స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# లేబర్ అడ్డా కాదు అభివృద్ధి గడ్డ

● మహబూబ్‌నగర్ అభివృద్ధిపై గొప్ప విజన్ ఉంది
● ఒకే రోజు 10,000 మందికి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఉద్యోగాలు
● వచ్చే సంవత్సరం అమరరాజా కంపెనీ ద్వారా మరో పదివేల మందికి ఉద్యోగాలు..
● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సాధించాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో శిల్పా రామంలో 105 కంపెనీలతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకేరోజు మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువ తకు పదివేల మందికి ఉద్యోగాలు కల్పించామని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గత నెలలో జిల్లాలో 12 ఐటి కంపెనీలతో 650 మందికి ఉద్యోగాలు కల్పించామని, ఈరోజు 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని అమరరాజా కంపెనీ ద్వారా ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా నుండి గతంలో మట్టి పని కోసం వలస వెళ్లేవారని ఒక్క ఇండస్ట్రీ ఉండేదా కాదని, అలాంటిది ఇప్పుడు 400 ఎకరాలలో ఐటి పార్కు చేశామని, హన్వాడ వద్ద ఫుడ్ పార్కు ఏర్పాటు చేయడమే కాక, 2097 ఎకరాలలో అతిపెద్ద ఎకో పార్కును ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్ర యువజనసర్వీసులు శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ శాఖ ద్వారా ఇప్ప టివరకు రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ నేలలు నిర్వహించి 35000 మందికి ఉద్యో గాలు ఇచ్చామని, విద్యార్హతను బట్టి ఉద్యోగాలివ్వడమే కాకుండా మూగ, చెవిటి వంటి వారికి సైతం అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ గత నెల జిల్లాలో ఐటీ కంపెనీల ద్వారా జాబ్‌మేళా నిర్వహించామని, విద్యార్హత లేని వారికి సైతంఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, నిరుఖ్యోగా యువత వచ్చిన ఉద్యోగాలలో జాయిన్ కావాలని, దాని ఆధారంగా మరింత ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, స్థానిక సంస్థల అద నపు ఇంచార్జి అదనపు కలెక్టర్ యాదయ్య, మున్సిపల్ చైర్మన్ కెసి నరసింహులు, గిరిధర్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయండి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** ఈ నెల 10న సరూర్‌నగర్ గ్రౌండ్‌లో నిర్వహించే బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్‌గౌడ్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఈ నెల 10న నిర్వహించే సింహగర్జన సభను విజయవంతం చేయాలని సూచిస్తూ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నగేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్‌కు 3 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సీట్లు కేటాయించని రాజకీయ పార్టీలను ఎన్నికల్లో ఓడిస్తామని, బీసీలు అన్నిరంగాల్లో ముందుకు రావాలంటే రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ బహిరంగ సభకు విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజవయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుర్గయ్యగౌడ్, మహేష్‌యాదవ్, భానుచందర్, రమేష్‌చారి, పాండుగౌడ్, సురేష్,శివ తదితరులు ఉన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేశాయని, వాటిపై ప్రజా ఉద్యమాలు నిర్వ హించి వెనక్కి కొడుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో కల్వకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని కట్టబెడుతుందన్నారు. దళితులు, గిరిజ నులు, మైనార్టీ వర్గాలపై దాడులను పెంచిందన్నారు. 9 సంవత్సరాల కాలం లో భారీగా పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులు కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు,ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.గీత, దేశనాయక్, ఆంజనేయులు, బి.ఆంజనేయులు, జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, బాలస్వామి, శ్రీనివాసులు, నరసింహ, అశోక్, శివవర్మ, దశరథం, నిర్మల, అశోక్ తదితరులు ఉన్నారు.

## దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

### - ఓటరు జాబితా సవరణపై కలెక్టర్ రవినాయక్ సమీక్ష



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త ః** ఓటరు జాబితా సవ రణ ప్రక్రియలో భాగంగా వచ్చి న దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్ప టికప్పుడు పరిష్కరించే విధం గా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జి రవి నాయక్ అన్నారు. ఈఆర్వో,ఏఆర్వోలు క్షేత్ర స్థాయిలో ఫారాల పరిశీల నపై దృష్టి సారించాలన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్,ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్,ఇతర అధి కారులతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీక్షిం చారు. దరఖాస్తుల పరిశీలన,ఓటరు కార్డుల ముద్రణ,తదితర అంశాలపై వివ రాలు ఆరా తీశారు. ఓటరు జాబితాలో లింగ నిష్పత్తిపై అధికారులకు పలు సూచనలుచేశారు.అనంతరం కలెక్టర్ ఈఆర్వో,ఏఆర్వోలతో వీడియోకాన్ఫ రెన్స్ నిర్వహించారు. మహిళల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డబుల్ ఓటర్లను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహనరావు, తాసిల్దార్లు పాల్గొన్నారు.

## నేడు ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ప్రచార దినం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త ః** జిల్లాలోని ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార దినం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి రవినాయక్ తెలిపారు.ఓటరు జాబితాప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగ ంగా ఆదివారం జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని, ఈమేరకు బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10గంటల నుంచి ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూతమ పేర్లుఓటరు జాబితాలో తప్పనిసరి నమోదు చేసుకోవాలన్నారు.

## స్వరాష్ట్రంలో కురుమ,యాదవలకు మహర్దశ

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబర్2, ప్రభాతవార్త :** సమైక్య రాష్ట్రంలో కురుమ యాదవుల పరిస్థితి దీనంగా ఉండేదని,తెలంగాణ వచ్చాకే ప్రభు త్వ చర్యలతో వారి జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేట యాదవ కమ్యూనిటీ హాల్ లో ఉచిత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అర్బన్ మండల పరిధిలోని 12 మంది లబ్దిదారులకు 12 యూనిట్లు (252 గొర్రెలు) మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్‌గౌడ్ అందజేసారు.సమైక్య రాష్ట్రంలో గొర్రెల కాపరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదని,మేత కోసం మహబూబ్‌నగర్ నుంచి ఆదిలాబాద్ కు గొర్రెలను తీసుకుని వెళ్లే పరిస్తితి ఉండేదన్నారు.ఉద్యమ సమయంలో అనేకసార్లుఆదిలాబాద్‌లో మన పాలమూరు గొర్రెల కాపరులతో మాట్లాడి వారి సమస్యలను విన్నామన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీ ఆర్ ఆధ్వర్యంలో ఉచిత గొర్రెల పంపిణీ పథకం ద్వారా దేశంలో నే అత్యధిక గొర్రెల సంపద ఉన్న రాష్ట్రంగా మారిపోయిందన్నారు. వ్యవసా యానికి పండుగ లాంటి వాతావరణం ఏర్పడిందని.గొర్రెల ఎరువు కోసం అన్నదాతల నుంచి భారీగా డిమాండ్ పెరిగిందన్నారు. మహబూబ్‌నగర్ తిరుమల హిల్స్‌లో యాదవ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ఒక ఎకరా స్థలం,రూ.2రెండు కోట్ల నిధులను ఇస్తున్నామన్నారు.

## ఘనంగా జనహృదయ నేత వైఎస్సార్ వర్ధంతి



నాగర్‌కర్నూల్‌లో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** చీరస్మరణీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కూచకుళ్ల రాజే ష్‌రెడ్డి కొనియాడారు. 14వ వర్ధంతి సందర్భంగా శనివారం నాగర్‌కర్నూ ల్ జిల్లా కేంద్రంలో డాక్టర్ రాజేష్‌రెడ్డి నివాసంలో14వ వర్ధంతి సందర్భం గా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథ కాన్ని ప్రారంభించి వేల రూపాయల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి పను లు ప్రారంభించి ప్రధాన కాల్వ ద్వారా నీళ్లు అందించిన ఘనత రాజశేఖ ర్‌రెడ్డికే దక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. 69వేల కోట్లు అప్పు ఉన్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లక్షల కోట్లను అప్పులు చేసిందన్నారు. రాజీవ్‌గాంధీ, ఆరోగ్యశ్రీ సేవలను పేదలకు అందించి అయుష్య పోసిన దేవుడని పేర్కొ న్నారు. అత్యావసర సమయాల్లో 108తో ఆదుకున్నారని, 104తో గ్రామీ ణ ప్రాంతాల్లో ఇంటి ముంగిట్లో వైద్య సేవలను చేరువులోకి తెచ్చా రన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసులు, హబీబ్, కృష్ణారెడ్డి, నాయకులుహరీష్‌గౌడ్,సర్పంచ్ అవంతి, ఆర్టీసీగోవర్ధన్, భాస్కర్, రేణుభాయి, మనీదీప్ తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తిలో:** పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. 14వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సమీపంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ భౌతి కంగా దూరమై 14 సంవత్సరాలు పేదల గుండెల్లో ఇప్పటికి కొలువై ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. ప్రతి పల్లె, గుండె ఆ మహానేతను తలుచుకొంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాం త్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాని, తర్ని కల్ సర్పంచ్ పాండుగౌడ్, వాల్యానాయక్, కాంగ్రెస్ అనుబంధా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## సామాజిక వర్గానికి 30 సీట్లు కేటాయించాలి

### - ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్

**కల్వకుర్తి, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలో ముది రాజ్ సామాజిక వర్గం ఇతరులు 40వేలకు పైగా ఉన్నారని ముదిరాజ్ తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్ అన్నారు. శనివారం కల్వకుర్తి ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం వచ్చే శాసనసభ ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ముదిరాజ్‌లను ఓటుబ్యాంకులుగా చూస్తున్నారని,రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు 30శాతం సీట్లు కేటాయించాలన్నారు. లేని పక్షం లో ముదిరాజ్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చ రించారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం ఇవ్వని పార్టీల ను తెలంగాణలో బొంద పెడుతామని హెచ్చరించారు. దామాషా ప్రకారం ముదిరాజ్ సామాజిక వర్గానికి 30 సీట్లు కేటాయించాలన్నారు. కార్యక్ర మంలో కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు భీమయ్య, దేవేందర్, రామస్వామి, శ్రీధర్, శ్రీశైలం, శివ, గుడి శ్రీను, వెల్దండ మండల అధ్యక్షులు మల్లేష్, అనిల్, సూరి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే అబ్రహంకు మద్ధతుగా 25 గ్రామాల సర్పంచ్‌లు

### -మెజార్టీ గ్రామాల ఎంపీటీసీల తీర్మానం



ఏకగ్రీవ తీర్మానం చేసిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

**ఇటిక్యాల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజక వర్గంలో మరో మూడు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ టికెట్ కేటాయించగా శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించిన అభినందన సభలో 25 గ్రామాల సర్పంచ్‌లు, మెజార్టీ గ్రామాల ఎంపీటీసీలు అబ్రహంకు మద్ద తిస్తూ ఆయనను గెలిపించేందుకు తమంత కృషి చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అబ్రహం మద్దతు ఇస్తూ ఆయనను గెలిపించేందుకు తమంత కృషి చేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అబ్రహంకు వ్యతిరేకంగా సొంత పార్టీకి చెందిన కార్యకర్తలతో కలిసి అబ్రహంకు బీఆర్ఎస్ టీకెట్ వద్దని, కొత్త వ్యక్తికి టికెట్ కేటా యించాలని డిమాండ్ చేస్తూ నిరసిస్తూ శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించిన సభలో మండలానికి చెందిన 25 గ్రామాల సర్పంచ్‌లు, మెజార్టీ గ్రామాల ఎంపీటీసీలు కలిసి అబ్రహం గెలుపు కోసం కృషి చేస్తామని కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపాధ్యా యుల దినోత్సవం సెప్టెంబర్5ను పురస్కరించుకొని స్కూల్ ఎడ్యుకేష న్‌కు సంబంధించి ఐదు కేటగిరీల్లో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.ఇందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఎదిర జీహెచ్‌ఎంగా విధులు నిర్వహి స్తున్న హేమచంద్రుడు మహబూబ్‌నగర్ జిల్లా, ఎం శోభారాణి స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జెడ్పీహెచ్‌ఎస్ ఘన్‌పూర్, వనపర్తి జిల్లా, కే లక్ష్మా రావు ఎస్‌ఏ మ్యాథ్స్, ఉప్పునుంతల నాగర్‌కర్నూల్ జిల్లా, ఎస్జీటీ కేటగి రీల ఉపాధ్యాయులు వై నాగరాజు ఎంపీపీఎస్ గూడురు సీసీ కుంట మండలం,మహబూబ్‌నగర్ జిల్లా,పీమురళీకృష్ణ, ఎస్‌జీటీ, ఎంపీయూపీ ఎస్ రామకృష్ణాపురం, వనపర్తి జిల్లా, స్పెషల్ కేటగిరీలో కే శ్రీనివాసులు ,స్కూల్ అసిస్టెంట్ అచ్చంపేట,నాగర్‌కర్నూల్ జిల్లా ఎంపికయ్యారు. ఈమేరకు వీరికి రాష్ట్ర స్థాయిఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఈనెల5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేయనున్నారు.

## 1:3 నిష్పత్తిలతో ధ్రువపత్రాల పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో మిగిలిపోయిన పోస్టులకు, మహబూబ్‌నగర్ జిల్లాకు నూతనంగా మంజూరు అయిన మహ్మదాబాద్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని ఖాళీలకు అర్హతల ఆధారంగా అభ్యర్థులను 1:3 నిష్ప త్తిలో ధ్రువపత్రాలను పరిశీలనకు అవకాశం కల్పించారు. ఈ మేరకు సోమవారం మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని విద్యాశాఖ కార్యాలయంలో రూమ్ నెంబర్ 117లో ధ్రువపత్రాలతో హాజరుకావాలని డీఈవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులందరూ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక జత అటెస్టేషన్‌తో చేయబడిన జిరాక్స్‌లను తీసుకొని రావాలని తెలిపారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** టెట్ అర్హత సాధిం చిన అభ్యర్థులు లక్షల్లో ఉన్నారని ప్రభుత్వం మాత్రం కేవలం 5000 టీచర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ఎన్ఎస్‌యూఐ జడ్చర్ల అధ్యక్షుడు సాయి తేజగౌడ్ ప్రశ్నించారు. జడ్చర్ల మండలం కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ జడ్చర్ల అధ్యక్షుడు సాయితేజగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇషద్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ నిర్వహించాలని సిగ్నల్ గడ్డ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. 25వేల ఖాళీలతో తక్షణమే మెగా డీఎస్సీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ట్ , క్రాఫ్ట్ ఖాళీలను వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వ విద్యావ్యవస్థను బలో పేతం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆకాష్, శివలకు నిమ్మ రసం తాగించి దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో సయ్యద్ మిరాజు ద్దీన్, శాగంటి రఘు, ఖయ్యూం,ఖాజాపాషా, నసీర్, రఘు, అనుప శేఖర్, సయ్యద్ ఫహద్, ఉమర్, శ్రీశైలం, శిరరాథోడ్ పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

**ఇటిక్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్రీయ ఎన్నికల ఆదేశాల మేరకు 2వ తేదీ, 3వ తేదీ ఆదివారం పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తుండగా శనివారం ఆర్డీఓ చంద్రకళ ఎర్ర వల్లి, కొండేర్ గ్రామాల్లోని 5 పోలింగ్ బూతులలో ఓటర్ నమోదు కార్య క్రమాన్ని ఆమె పరిశీలించి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లును ఓటర్ నమోదుపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు బీఎల్‌ఓలు గుర్తించి వారికి పక ద్బందిగా కొత్తగా ఓటర్ నమోదును చేయించాలని ఆదేశించారు. తప్పులు లేకుండా ఓటర్ లిస్ట్ తయారు చేసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. కాగా శనివారం ప్రత్యేక ఓటరు నమోదు మొదటి రోజు కొత్తగా 71 ధరఖాస్తులు వచ్చాయని, తొలగింపు కోసం 6 ధరఖాస్తుల పేర్లు, తండ్రి పేరు, అడ్రస్ మార్పులు, చేర్పుల కొరకు 52 ధరఖాస్తులు వచ్చి నట్లు తహసీల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంత గౌడ్, సూపర్‌వైజర్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న స్నేహితులు

**వీపనగండ్ల,సెప్టెంబర్02,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన పాండురంగ చారి అనే వ్యక్తి,రెండు కిడ్నీలు చెడిపోవడంతో హైద రాబాదులోని సూరారం లో ప్రైవేటు ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నారు. మా పదవ తరగతి సహచరుడు ఈ విధమైన అనారోగ్య పరిస్థితులు ఉన్న విషయం తెలుసుకొని పదవ తరగతి విద్యా ర్థులు అందరూ 1987,88 పదవ తరగతి బ్యాచ్ గల విద్యార్థులు అంద రూ తమ స్నేహితుని ఆరోగ్య చికిత్స కోసం రూపాయలు 30 వేలు అందించడం జరిగింది.ఇంకా ఏమైనా చికిత్స కోసం అవసరం ఉంటే తమ వంతు సహాయంగా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తమ స్నేహి తునికి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు.దీనితో పాండు రంగా చారి నాకు ఆర్థికంగా అండగా నిలబడిన తమ తోటి పదవ తరగతి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ జెసి సాగర్,బసవరాజ్ గౌడ్,గూడెం శ్రీనివాస్,సైదయ్య,రాజశేఖర్ రెడ్డి,కర్ణ,రాధమ్మ, జ్ఞానేశ్వరి, కోట్ల వెంకటస్వామి తదితరులు 1987,88 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఉన్నారు.

## దగడపల్లిలో గద్దర్ సంస్మరణ సభ

**చిన్నంబాయి,సెప్టెంబర్2,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ప్రజా గొంతుక, సమాజమే జీవితం అనుకుని అహర్నిషలు కష్టపడుతు జీవితాన్ని, తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా చివరిదాక ప్రజల కోసమే జీవించిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్న సంస్మరణ సభను శనివారం,ఆదివారం సా యంత్రం నిర్వహిస్తున్నాట్లు నిర్వాహకులు బక్కి కురుమయ్య తెలి పారు. దగడపల్లి గ్రామంలో పాటతో నివాళి (గద్దరన్న శిష్యా కళా బృందం చే ) ప్రోగ్రాం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉస్మా నియ యునివర్సిటీ జేఏసీ సభ్యులు గడ్డం శ్రీనివాస్ హాజరవుతున్నారని యువకులు, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బక్కి కురుమయ్య, కేశ వులు, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:** నేరస్తులకు శిక్షపడేలా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశిం చారు.శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయం చాంబర్ నందు వనపర్తి టౌన్, గోపాల్‌పేట్, ఆత్మకూరు ఎస్సైలతో ఆమె కేసులపై సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకున్యాయం చేకూర్చు విధంగా పోలీసు అది కారులందరు బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచిం చారు. అనం తరం పెండింగులోఉన్న పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల్లో ఫిర్యాదాదారునికి అండగా నిలవాలని తెలి పారు.ఈ సమావే శంలో వనపర్తి ఏఎస్పీ, రామదాసు తెజవతన ఎస్సైలు పాల్గొన్నారు.

## అమృత వాటిక నిర్మాణంలో భాగస్వాములు కావాలి

### - బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మధుసూదన్‌యాదవ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** ఢిల్లీలో అమర వీరుల సంస్మరణార్థం కేంద్రం ప్రభుత్వం చేపట్టనున్న అమృత వాటిక నిర్మా ణంలో ప్రజలు భాగస్వాములు కావాలని గ్రామీణ ప్రాంతాల నుంచి మట్టి సేకరిస్తున్నామని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మధుసూదన్‌యాదవ్ తెలిపారు. శనివారం బీజేపీ ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపాలిటీ 3వ వార్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో మట్టి సేకరించారు. రాజీవ్‌నగర్,వెంకటేశ్వర కాలనీవాసుల నుంచి మట్టి సేకరి ంచారు. దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగా లకు గుర్తుగా కేంద్రం ప్రభుత్వం దేశ రాజధానిలో నిర్మిస్తున్న అమృత వాటిక కోసం ప్రతి ఊరు, ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించాలని మధుసూదన్‌యాదవ్ కోరారు. దేశంలోని 7500 మండలాల నుంచి మట్టిని సేకరించి 7500 మొక్కలను నాటుతారని తెలిపారు. కార్యక్ర మంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల కృష్ణయ్య, పట్టణాధ్యక్షుడు సామల నాగరాజు, కౌన్సిలర్ రాజు, నాయకులు రాపోతుల శ్రీనివాస గౌడ్, అనంత కిషన్, సామల నరసింహుడు, అంజలి, జ్యోతి, కృష్ణ, అమర్‌నాథ్, భరత్‌గౌడ్,శ్రీనాత్,గోపాల్, మల్లేష్, నరేశ్ పాల్గొన్నారు.



ఎంపిడీవో భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయమూర్తి

## మున్సిఫ్‌కోర్టు కొరకు భవనాన్ని పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి

**చేర్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

చేర్యాలకు ఇటివల మున్సిఫ్‌కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిన విషయం విదితమే. కాగా కార్యాలయం ఏర్పాటుకు శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాఘురాం, అదనపు జిల్లా న్యాయమూర్తి భవానితో కలిసి స్థానిక ఎంపిడీవో భవనాన్ని పరిశీలించారు. కార్యాలయ గదులను, పరిసరాలను పరిశీలించిన వారు వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలో ఎంపిడీవో కార్యాలయాన్ని ఖాళీ చేయించి కోర్టును ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. వారి వెంట తహాశీల్దారు రాజేశ్వర్‌రావు, చేర్యాల న్యాయవాదులు భూమిగారి మనోహర్, ఆరేళ్ళ వీరమల్లయ్య, మేర్గ రమేష్, తాటికొండ ప్రణీత్, అంకని సురేందర్, పర్వతం రాములు, నల్లగొండ సంతోష్, పొన్నం సురేష్ పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

### సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్



మాట్లాడుతున్న మంబాపూర్ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్

**గుమ్మడిదల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ః**

పటాన్‌చెరువు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని ప్రజలకు ప్రతి కార్యకర్తకు సొంత నిధులను వెచ్చించి, కష్ట సుఖాలలో తన వంతు సహాయం అందిస్తూ ఆర్థికంగా ఇంటికి పెద్దకొడుకులా ఉంటూ, ఆపదలో ఆదుకుంటున్న ఏకైక నాయకులు పటాన్‌చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, ఇలాంటి వ్యక్తిని చూడలేమని ఇంకు ముందు కూడా ఇలాంటి వ్యక్తిని చూడబోమని మంబాపూర్ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ గ్రామ నాయకులతో కలిసి అన్నారు. నియోజకవర్గంగా ప్రతి గ్రామాల్లో ప్రతి ఇంటింటికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలు ప్రతి ఇంట్లో ఏదో రంగా లబ్ది పొందారని అన్నారు. అన్నా అనగానే ప్రతి విషయానికి నేను ఉన్న అంటూ ప్రభుత్వ నిధులు లేకపోయినా సొంత నిధులను వేచించి కార్యకర్తలను, నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పటా కాపాడుతున్న ఘనత గూడెం మహిపాల్‌రెడ్డిదే అని అన్నారు. మూడవసారి బీఆర్‌ఎస్ పార్టీ కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సీట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారిని కలుపుకొని మూకుమ్మడిగా అత్యధిక మెజార్టీతో రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎసన పార్టీ గెలుస్తుందని ఆయన అన్నారు. గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలోనే శరవేగంగ గ్రామాలు పల్లెలు అభివృద్ధి చేందాయని మరోసారి హ్యాట్రిక్ సాధించి మరింత అభివృద్ధికి దోహదం చేసిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రకాష్, రమేష్, రాజు, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేంతవరకు దీక్ష విరమింపం



రిలే దీక్షలో కూర్చొని నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు

**అల్లాదుర్గం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ః**

అల్లాదుర్గం సబ్‌డివిజన్లో రెవెన్యూ డివిజన్‌గా చేయాలంటూ చేపడుతున్న నిరాహార దీక్ష 8వ రోజుతో ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ దీక్షకు వివిధ పార్టీ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటిస్తున్నారు. అల్లాదుర్గం సబ్ డివిజన్‌కు మంజూరైన బీసీ గురుకుల పాఠవాల, సబ్ కోర్టు, పలు ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండన చేశారు. అందోల్ నియోజకవర్గంలోనే అల్లాదుర్గం ఎంతో ప్రఖ్యాతిగాంచిన ప్రాంతంగా చెప్పుకోదగ్గవచ్చు కానీ అల్లాదుర్గం అన్ని రకాలుగా వెనుకబడిన ప్రాంతంగా ఏర్పడిందని ఇక్కడి అధికార పార్టీ నాయకుల అసమర్థతతో ఏర్పడిందని చెప్పవచ్చునని, ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వీడి వెనుకబడిన అల్లాదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి పరిచి, అల్లాదుర్గంకు మంజూరైన పలు ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ప్రారంభించాలని, రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు అల్లాదుర్గం మండలం వికలాంగుల సంఘం అధ్యక్షులు కిష్టయ్య, చేనేత సహకార సంఘం డైరెక్టర్ బేతయ్య, వివిధ పార్టీల నాయకులు పాపయ్య, బద్రీనాథ్, కిష్టయ్య, యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. దీనికి సంఘీభావంగా రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ బాగయ్య, జేఏసీ నాయకులు రాములు, బ్రహ్మం సంఘీభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేగా నీలం మధును గెలిపించుకుంటాం

### వీరారెడ్డిపల్లి ముదిరాజ్ సంఘం ఏకగ్రీవ తీర్మాణం



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాణం దృశ్యం

**గుమ్మడిదల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ః**

వీరారెడ్డిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్.ఎం.ఆర్ యువసేన అధినేత బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం, సబ్బండ వర్గాల ఆశాజ్యోతి నీలం మధు ముదిరాజ్‌కు పటాన్‌చెరువు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే టికెట్ పునరాలోచించి, కేటాయించాలని, ఒకవేళ ఇవ్వని ఎడల ఇండిపెండెంట్ అయినా పటాన్‌చెరువు నుండి బరిలో దిగి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని గ్రామస్తులు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మాణం చేయడం జరిగిందని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారాల మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### రూమ్‌టు రీడ్ ఇండియా రీడ్‌ఎథాన్

రూమ్‌టు రీడ్ ఇండియా తన ప్రధాన పఠన ప్రచారం అయి న ఇండియా గెట్స్ రీడింగ్‌లో భాగంగా శుక్రవారం ఉదయం 11 నుంచి 11.30వరకు రీడ్‌ఎథాన్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసింది. రీడ్‌ఎథాన్ రూమ్‌టు రీడ్ ఇండియా వారిచే ఒక ప్రతి ష్టాత్మక రికార్డ్ సెట్టింగ్ ప్రయత్నం. ఇన్‌పర్స న్ ఏర్పాటులో రికార్డు స్థాయిలో చాలామందిని ఒకచోట చేర్చడం ఈ ప్రయత్నం ఉద్దేశం. పాల్గొనేవారు 11 రాష్ట్రాలలో అనేక ప్రదేశాలలో పఠనం కోసం ఒక చోటికి చేస్తారు.

# దళితబంధు ద్వారా లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:**

దళితబంధు పథకం ద్వారా లబ్ధిదారులు లాభదాయకమైన యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దళితబంధు లబ్ధిదారులకు యూనిట్ల ఎంపికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ దళితబంధు పథకం క్రింద మండలంలో 2వ విడతగా 136 యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతూ జీవితంలో స్థిరపడాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పథకం క్రింద నిరంతరం ఆదాయాన్ని ఇచ్చే యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే లబ్ధిదారులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్సీ కార్పోరేషన్ ఈడీ విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం డిమాండ్ ఉన్న లాభసాటి యూనిట్లను లబ్ధిదారులు ఎంపిక చేసుకోవాలని ఆమె సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన దళితబంధు పథకాన్ని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య, జిల్లా వెటర్నరీ అధికారి విజయశేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రవిప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా, తహాశీల్దార్ గ్రేసిబాయి, పట్టణ సర్పంచి సత్యనారాయణ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్‌గౌడ్, స్వప్న రాజేష్, దామోదర్, ఆయా గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన తండ్రి.. పసికందు మృతి



పసికందు మృతదేహం వద్ద రోధిస్తున్న తల్లి

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:**

మద్యం మత్తులో కన్న తండ్రి తన విచక్షణ కల్పోయి వ్యవహరించడంతో 45 రోజుల పసికందు మృతి చెందాడు. ఈ సంఘటన పెద్దశంకరంపేటలో శుక్రవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దశంకరంపేటకు చెందిన చిమ్మ పున్నయ్య, శ్యామలకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరిలో పెద్ద కుమార్తె నిర్మలను మండల పరిధిలోని ఉత్తులూరుకు చెందిన జన్ముల రమేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. నిర్మల ఇటీవల జశ్వంత్ (45 రోజులు)కు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లిదండ్రుల వద్ద ఉంది. శుక్రవారం సాయంత్రం రమేష్ తన కొడుకును చూడడానికి అత్తగారింటికి వచ్చాడు. రాత్రివేళ మద్యం సేవించి అత్తమామలతో గొడవకు దిగాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న రమేష్‌ను కుమారుడి వద్దకు వెళ్లనీయకపోవడంతో కోపంతో ఉయ్యాలను బలంగా తన్నాడు. దీంతో భార్యభర్తల మధ్య బాలుడి విషయంలో పెనుగులాట జరిగింది. ఈ పెనుగులాటలో మద్యం మత్తులో ఉన్న తండ్రి రమేష్ బాలుడి పట్ల విచక్షణ రహితంగా వ్యవహరించడంతో బాలుడు మృతి చెందాడు. బాలుడు మృతి చెందడంతో తల్లితో పాటు కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కలిచివేశాయి. బాలుడి తల్లి నిర్మల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జార్జ్ తెలిపారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## బీరప్పగుడి, మల్లన్న గుడి నిర్మాణాలకు విరాళం

**పటాన్‌చెరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ః** పటాన్‌చెరు నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని మతాల ప్రార్థన స్థలాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం నాడు మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన మల్లన్నస్వామి దేవాలయం, బీరప్ప స్వామి దేవాలయం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ ఆలయాల నిర్మాణాలకు మొదటి విడతగా 10 లక్షల రూపాయల విరాళం అందించారు. ఆలయాల పూర్తి నిర్మాణానికి సంపూర్ణ సహకాం అందిస్తామని తెలపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 180కి పైగా దేవాలయాలు, 100కు పైగా మసీదులు, చర్చీలు నిర్మించామని అన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భగవంతుడి ఆరాధన చేయాలని కోరారు. అనంతరం గ్రామంలోని తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజ్‌కుమార్, ఎంపిటీసీ వెంకట్‌రెడ్డి, చిన్నకంచర్ల సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ హరిశంకర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిదులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మెదక్ అర్బన్, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** రక్షాబంధన్ కానుకగా రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకులు (వీవోఏ) వేతనాలను పెంచడంతో శనివారం మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీవోఏలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం నిర్ణయం మేరకు వీరి వేతనాలు నెలకు రూ.8,000 కు పెరగనున్నాయని చెప్పారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 17,608 మంది ఐకేపీ మహిళా సంఘాల సహాయకులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. పెంచిన వేతనాలు సెప్టెంబర్ నెల నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు వీవోఏల జిల్లా అధ్యక్షులు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, వీవోఏల జిల్లా అధ్యక్షులు కొప్పుల్ సాయాగౌడ్, ఉపాధ్యక్షులు అశోక్ దశరథ్, సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకాయల వెంకట్, మెదక్ నియోజకవర్గ వీవోఏలు ప్రతిభ, మంగాదేవి, అరుణ, భాస్కర్, మాధవి, లక్ష్మీ, వెంకట్, స్రవంతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న శివకుమారి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు, పోషక విలువలతో కూడిన ఆహారం తిసుకున్నప్పుడే తల్లీ, బిడ్డకు ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి తెలిపారు. శనివారం మండల పరిధి రుద్రారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. నెలవారి సూదులను తప్పనిసరిగా వేయించాలన్నారు. అనంతరం గర్భిణీలు, తల్లులతో పోషణ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎఎన్‌ఎమ్‌లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సలీమ, రాణి వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## బీఎల్‌వో కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



బీఎల్‌వోతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

**వెల్దుర్తి, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ప్రభుత్వం కొత్త ఓటర్ల నమోదు కోసం చేపడుతున్న కార్యక్రమాలను బీఎల్‌వోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ గ్రామంలో బీఎల్‌వో కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఫారం-6 ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఓటరు నమోదు కార్యక్రమంలో బీఎల్‌వోలు నూతన ఓటర్ల పేర్లు నమోదు, సవరణలు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహాశీల్దార్ జ్ఞానజ్యోతి, మండల రైతుబంధు అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, రామాంతాపూర్ తండా సర్పంచి ఫకీరా, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైస్ఆర్ సేవలు మరువలేనివి



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న వైస్ ఎంపీపీ సత్యం గౌడ్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను మరువలేమని వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకోని మండల పరిధి గవ్వలపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసీ ఘనంగా నివాళ్ళు అర్పించారు. విద్యార్థులకు ఉచిత విద్య, పేదలకు ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్ సేవలు వంటి సేవలు అందించిన మహనీయుడు వైఎస్ఆర్ అని అన్నారు. వైఎస్ఆర్‌ని కోల్పోవడం ప్రజలకు, పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్ గౌడ్, నాయకులు అశోక్ నాయక్, నవీన్, రాంచంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## విధులకు హాజరుకాని వైద్య సిబ్బందిపై చర్యలకు ఆదేశం

### -పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రమేష్

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** విధులకు సక్రమంగా హాజరుకాని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్ జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఆసుపత్రిలో వైద్యులు ఎవరూ హాజరు కాకపోవడం, సిబ్బంది తక్కువగా హాజరు కావడంతపై అదనపు కలెక్టర్ రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి విధులకు హాజరు కాని వైద్య సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళులు



వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, సెప్టెంబర్22 ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్. రాజ శేఖర్‌రెడ్డి అని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద దివంగత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కుకునూరు మాజీ సర్పంచి మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు యాదుల్, కాంగ్రెస్ నాయకులు దుర్గాగౌడ్, కృష్ణ, మైసయ్య, గోప్య నాయక్, దుర్గాగౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

## మదన్‌రెడ్డికి టికెట్ ఇవ్వాలంటూ ఈ నెల 4న పాదయాత్ర

**వెల్దుర్తి, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీన నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలంటూ మండల కేంద్రమైన వెల్దుర్తి నుండి నెల్లూరు పోచమ్మ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు. శనివారం ఎంపీపీ సమావేశ మందిరంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలు విలేకరులతో మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ టికెట్ మదన్‌రెడ్డికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించవన్నారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, కృష్ణ, నారాయణ, శివరాములు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.





మాట్లాడుతున్న న్యాల్‌కల్ ఎంపిపి అంజమ్మ

## డిడిఎస్‌లో ఘనంగా 40ఏండ్ల పండగ

**జహీరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పట్టణంలోని దక్కన్ డెవలప్‌మెంట్ (డిడిఎస్) నేటితో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని 40 ఏండ్ల పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల నుంచి వంద మంది మహిళా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. 40 ఏండ్ల జాతరలో డిడిఎస్ బోర్డు సభ్యులు డాక్టర్ రుక్మిణిరావు, ప్రొఫెసర్ శంత సింహా, ప్రొఫెసర్ వినోద్ పాపురాల, సలోమి ఏసుదాస్, వేద కుమరిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవవవిద్య రైతు బిడకన్న చంద్రమ్మ మాట్లాడుతూ 40 ఏండ్లకు ముందు తమ పరిస్థితి, డిడిఎస్ ఏర్పాడ్డక ఇప్పుడు తమ పరిస్థితిపై వివరించారు. జినోవమి సేవియర్ అవార్డు గ్రహీత గంగ్వార్ అంజమ్మ మాట్లాడుతూ సంఘం ఏర్పడక ముందు ఇతరుల దగ్గర కలుపులు తీసేందుకు వెల్లేవారమని, సంఘంగా ఏర్పాడ్డక ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో పంటలను (చిరుధాన్యాలు) సాగుచేసుకుంటున్నామని ఆనందం వ్యక్తం చేశారు. గత 30 ఏండ్లుగా ఒక్క సారి కూడా కానరాని గోపాల్ ఇప్పుడు వచ్చి డిడిఎస్‌ను విచ్చినం చేసేందుకు కుతంత్రాలు చేయడం బాగలేదన్నారు. కార్యక్రమంలో సంఘం మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో చురుకుగా ఓటరు నమోదు



ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతున్న దృశ్యం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఓటరు నమోదు కార్యక్రమం చురుకుగా కొనసాగింది. గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లలో బిఎల్‌ఓలు అర్హులైన వారి నుంచి ఓటరునమోదు కోసం ధరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ దుర్గయ్యలు పరిశీలించారు.

## ఉపిరి ఉన్నంత వరకు బిఆర్ఎస్‌లోనే ఉంటా

### మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** ఉపిరి ఉన్నంత వరకు సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నట్లు కొందరూ గిట్టని వారు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని సహించే ప్రసక్తి లేదన్నారు. రాష్ట ఆర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు సిద్దిపేటలో ఓ కార్యకర్తల పని చేస్తూ అయన నాయకత్వంలోనే ఉంటానని తెలిపారు. తనకు పదవి ఉన్న ఒకటే లేకున్న ఒకటేనని బిఆర్ఎస్ పార్టీని మాత్రం వీడేది లేదన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల నాయకత్వంలో పని చేయడమే తన లక్ష్యమన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ః**

ఆపద్బాంధవుడులా నేనున్నానంటూ జనాల్లో ఒకడై జన హృదయాల్లో స్థానం సంపాదించుకున్న గుమ్మడిదలకు చెందిన బీఆర్ఎస్ జిల్లా యువనేత, గుమ్మడిదల మాజీ ఉప సర్పంచ్ మూడుచింతల నరేందర్‌రెడ్డి తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తన సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా గుమ్మడిదల గ్రామంలో మృతిచెందిన పల్లె యాదగిరి, తండ్రి పల్లె నారాయన మరియు ఎరుకల యాదగిరి, కుమారుడు ఎరుకల పరమేష్, కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు మొత్తం 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు వార్డు సభ్యులు ఆకుల ఆంజ నేయులు, అతినారం రాము, నాయకులు దాసరి ఆంజనేయులు యాదవ్, ఆరోల్ల దత్తాత్రేయ, పడమటి రవీందర్‌రెడ్డి, చిమ్ముల శ్రీనవాస్‌రెడ్డి, నిమ్మ సంతోష్‌రెడ్డి, నవీన్, దినేష్, తుడుం రాజు, శ్రీకాంత్‌గౌడ్, రమేష్, నరేష్, వినేష్, జాంగిర్, కుమార్, చిన్న, గణేష్, మంగలి గణేష్, బాలేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి



పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం

**అల్లాదుర్గం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త ః**

అల్లాదుర్గం మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి పనులు కొనసాగుతున్నాయి. అందులో మరుగుదొడ్లు, ప్రహారీగోడ నిర్మాణ పనులు చేపడుతున్న తరుణంలో విద్యుత్ స్తంభం అడ్డుగా రావడంతో పనులు చేయలేకపోతున్నామని కాంట్రాక్టర్లు తెలిపారు. పనులను వేతవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ జిల్లా ఉన్నత అధికారులు ఒత్తిడి ఉండడంతో పనులను త్వరగా పూర్తి చేద్దామని కాంట్రాక్టర్లు అనుకుంటే పనులకు ఆటంకంగా విద్యుత్ స్తంభం మధ్యలో ఉందని అందువల్ల పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి అడ్డుగా వస్తున్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి జరుగుతున్న పనుల నిర్మాణాలకు సహకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గుంటిపల్లిలో మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమం

**వర్గల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** గుంటిపల్లి గ్రామంలో శనివారం బిజెపి గ్రామ బూత్ అధ్యక్షుడు కొండ పరమేష్ ఆధ్వర్యంలో మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు మేరా మిట్టి మేరా దేశ్ ఆజాధి కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుంటిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.